GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం16-11-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



వరంగల్ నగరాన్ని అసాంఘిక కార్యకలాపాలు వణికిస్తున్నాయి. సామాన్య ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. అధికార పార్టీ నేతల కుటుంబ సభ్యులు, అనుచరుల దందాలు పెరిగిపోతున్నాయి.. విచ్చల విడిగా గంజాయి స్మోకింగ్.. మద్యం మత్తులో దాడులు.. నిత్యకృత్యమైన గొడవలతో గ్రేటర్‌లో అసలేం జరుగుతోంది? అనే ప్రశ్న నగర వాసులను వేధిస్తున్నది. దీనికి తోడు పోలీసు నిఘా వ్యవస్థ నిద్ర పోతున్నది.. ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడడంతో శాంతి భద్రతలు అదుపుతప్పగా.. రోజు రోజుకు పెరుగుతున్న నేరాలకు తోడు గన్ కల్చర్ వరంగల్‌లో వేళ్లూనుకోవడం మరింత ఆందోళనకు గురిచేస్తున్నది.

# నిద్రమత్తులో పోలీసు నిఘా..!



- గ్రేటర్‌లో పెచ్చుమీరుతున్న నేతల అనుచరుల ఆగడాలు
- అధికమవుతున్న కుటుంబ సభ్యుల దందాలు
- కొత్తగా వరంగల్‌కు పాకిన గన్ కల్చర్ విచ్చలవిడిగా గంజాయి స్మోకింగ్
- నిత్యకృత్యంగా మారిన దాడులు..
- అదుపు తప్పుతున్న శాంతిభద్రతలు

# డీసీఎంఎస్ సెంటర్లో భారీ దోపిడీ..

- అక్రమాల గుట్టు ఆలస్యంగా వెలుగులోకి
- నిర్వాహకుడిని తొలగించి చేతులు దులుపుకున్న అధికారులు
- మరోమారు సెంటరు దక్కించుకునేందుకు హస్తం నేత విశ్వప్రయత్నం

# రాత్రివేళల్లో మట్టి దందా

**చెన్నూరు (క్రైమ్ మిర్రర్):** రాత్రివేళ అసైన్డ్ భూముల్లో అధికార పార్టీకి చెందిన ఓ బడా నేత భీమారం మండల కేంద్రంలో అక్రమ మట్టి తవ్వకాలు నిర్వహిస్తున్న వ్యవహారం వెలుగు చూసింది. మంత్రి ఆదేశాలను బేఖాతరు చేస్తూ అధికారుల అండదండలతో తప్పుడు అనుమతి పత్రాలతో ఇష్టానుసారంగా మట్టి తవ్వకాలు నిర్వహిస్తూ, భారీగా సొమ్ము చేసుకుంటున్నాడని స్థానికంగా విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. అక్రమ మట్టి తవ్వకాల ఉదంతంపై పలువురు స్థానికులు మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేసేందుకు ఫోను ద్వారా ప్రయత్నించినా వారు స్పందించడం లేదని, విధుల పట్ల నిర్లక్ష్యంగా వహిస్తూ అధికారులు అక్రమార్కులకు కొమ్ము కాయడం సబబు కాదని, ఇప్పటికైనా అధికారులు నిద్రావస్థను వీడి అధికార పార్టీ నేత అక్రమ మట్టి దందాకు అడ్డుకట్ట వేసి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# సిర్పూర్(టి) మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో ప్రత్యేక లోకాదాలత్

**రూ.3,19,300జరిమానా వసూలు247 కేసుల లోక్ అదాలత్**

**చైర్మన్-కం జూనియర్ సివిల్ జడ్జి అజయ్ ఉల్లం**

**సిర్పూర్ (టి) నవంబర్ 16, ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టులో ప్రత్యేక లోక్ అదాలత్ ఈ లోక్ అదాలత్ ముఖ్య కార్యక్రమం లోక్ అదాలత్ చైర్మన్ కం జూనియర్ సివిల్ జడ్జి అజయ్ ఉల్లం అధ్యక్షతన నిర్వహించారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం కాంప్రమైజ్ కేటగిరీలో ఐపీసీ,ఓఎస్ డిక్లరేషన్ ఇంజక్షన్ డివిసి కేసులు కలిపి మొత్తం 21 కేసులు రాజీమార్గమే రాజ మార్గం ద్వారా పరిష్కరించ బడ్డాయని అన్నారు. అదేవిధంగా అడ్మిన్ విభాగంలో 74 సీసీ, 152 ఎస్టిసి కేసులు నమోదు కాగా 226 కేసులు తీసుకోవడం జరిగిందని తెలిపారు. మరియు జరిమాన రూపంలో సీసీ కేసుల నుండి 2,37,350, ఎస్ టి సి కేసుల నుండి రూపాలు 81,950 వసూలు కాగా మొత్తం3,19,300 ఆదాయం వచ్చిందని తెలిపారు. ప్రత్యేక లోక్ అదాలత్ లో మొత్తం 247 కేసులు పరిష్కరించడం జరి గిందని కోర్టు అధికారులు పేర్కొ న్నారు.ప్రజలు తక్కువ వ్యవధిలో




సత్వర న్యాయం పొందేందుకు లోక్ అదాలత్ లు ఉపయోగపడ తాయని తెలిపారు. ఈ కార్య క్రమంలో న్యాయవాదులు కిషోర్ కుమార్,సతీష్ కుమార్,కళ్యాణ్ మతిన్ తదితరులు పాల్గొన్నారు.

# మతరాజకీయాలు ఈ దేశానికి ప్రమాదకరం



**మంచిర్యాల ,15,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** మతరాజకీయాలు ఈ దేశానికి ప్రమాదకరమని సిపిఐ పార్టీ జాతీయ నాయకులు చాడా వెంకట రెడ్డి విమర్శించారు . మంచిర్యాలకు చేరుకున్న సిపిఐ బస్సు జాతను ఇక్కడి నాయకులు కార్యకర్తలు శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. సిపిఐ ప్రచార జాత మంచిర్యాల కు వచ్చిన సందర్భంగా శనివారం రాత్రి మంచిర్యాల ఐ.బి లో సి.పి.ఐ శత జయంతి వేడుకలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ నాయకులు చాడా వెంకట రెడ్డి ముఖ్య అతిథి గా పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , భారతదేశ గడ్డపై సి పి ఐ కి వందేళ్ళ శత జయంతి ఉత్సవాల సందర్భంగా డిసెంబర్ 26 న చలో ఖమ్మం ను విజయవంతం చేయాలని , మంచిర్యాల జిల్లా నుంచి అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. మతరాజకీయాలు ఈ దేశానికి ప్రమాదమని విమర్శించారు. మతం పేరుతో ఈ దేశ ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేస్తున్నాయి అని విమర్శించారు. భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని 1925 డిసెంబర్ 26న సిపిఐ ఆశీర్వదించి న తరువాతనే మొట్టమొదటిగా సిపిఐ డిమాండ్ చేసిందని. ఆ దిశగా పోరాడిన చరిత్ర సిపిఐది అని. భారతదేశ గడ్డపై 100 సంవత్సరాల ప్రస్థానంలో అనేక పోరాటాలు. ఉద్యమాలు నిర్మించి నటువంటి పార్టీ సిపిఐ అని. స్వాతంత్ర్యం అనంతరం అంతరాలు లేని సమాజం కోసం. భూ సంస్కరణలు అమలు కోసం. పీడిత తాడిత ప్రజలకు అండగా వెట్టిచాకిరి విముక్తికై. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నడిపి రజాకారులను తరిమి కొట్టిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీని దున్నేవానికి భూమి నినాదంతో దొరల గడియలను బద్దలు కొట్టి. పేదవాడికి భూములు పంచిన చరిత్ర సిపిఐదని అధికారం లేకున్నా పేద ప్రజల పక్షాన నిలబడి వారి కోసం. వారి హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని డిసెంబర్ 26న. ఖమ్మం వేదికగా జరిగే సిపిఐ శత వసంతాల ఉత్సవ ముగింపు. సభ ఓ చారిత్రాత్మక ఘట్టంగా మిగిలిపోతుందని ఎందుకోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని సిపిఐ 100 వందేళ్ళ ముగింపు ఉత్సవాల సందర్భంగా ఖమ్మం లో జరిగే బహిరంగ సభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ , పల్లె నరసింహ,మరుపాక అనిల్, ఏ ఐ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ,జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్,మేకల దాసు , కలిందర్ అలీ ఖాన్,లింగం రవి లు పాల్గొన్నారు.



# డీసీఎంఎస్ సెంటర్లో భారీ దోపిడీ..

**చెన్నూరు నవంబర్ 15( ప్రజాజ్యోతి):** అధిక తూకం వేసి అన్నదాతలను నిలువునా దోచేసుకున్న హస్తం నేత అక్రమాల గుట్టు మండలంలోని దుగ్నేపల్లి గ్రామంలో ఆలస్యంగా వెలుగు చూసింది. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను అన్నదాతలు అమ్ముకునేందుకు ఏర్పాటుచేసిన సహకార సంఘ కొనుగోలు కేంద్రంలో మిల్లర్ల పేరిట తరుగు రూపంలో అధిక తూకం వేస్తూ సెంటర్ నిర్వాహకుడు ఓ వ్యవసాయ విస్తరణ అధికారి సహకారంతో అన్నదాతల కడుపు కొట్టి వారి నుండి దోచుకున్న లక్షలాది రూపాయల విలువ చేసే ధాన్యం బస్తాలను సెంటర్ నిర్వాహకుడి కుటుంబ సభ్యులు, బంధువుల పేరిట నమోదు చేయించి సొమ్ము చేసుకున్నట్లుగా పలు ఆధారాలు దుగ్నేపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి సమాచార హక్కు చట్టం ద్వారా తీసుకున్న వివరాల్లో బయటపడ్డాయి. బినామీల పేరిట డీసీఎంఎస్ సెంటర్లో భారీ అవకతవకలు జరిగాయని, ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తులు, భూములు లేని వ్యక్తులు సెంటర్లో ధాన్యాన్ని అమ్మినట్లుగా తప్పుడు ధృవీకరణ పత్రాలు సృష్టించి, తూకం రూపంలో అన్నదాతల నుండి దోచుకున్న ధాన్యాన్ని బినామీల పేరిట మార్చి సెంటర్ నిర్వాహకుడు భారీ అక్రమానికి తెరలేపాడనే విషయం తెలుసుకున్న గ్రామస్తులు అన్నదాతల పట్ల సెంటర్ నిర్వాకుడు చేసిన మోసంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ కొద్ది రోజుల క్రితం ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా, గుట్టుచప్పుడు కాకుండా విచారణ నిర్వహించిన అధికారులు సెంటర్ నిర్వాహకుడిని తొలగించి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నట్లుగా సమాచారం.

# పత్తి రైతు పరేషాన్ నష్టాన్ని మిగిల్చిన తెల్లబంగారం





**సంస్థాన్ నారాయణపురం,నవంబర్ 15(క్రైమ్ మిర్రర్):** రైతును ఆగం చేస్తున్న నిబంధనలు, ప్రభుత్వ విధానాలు దళారులకు మాత్రం లాభం చేకూరుస్తున్నాయి, దిద్దుబాటు చర్యలు తీసుకోక పోతే పత్తి రైతు భవిష్యత్తు అంధకారమే .. ప్రకృతి దెబ్బ, ప్రభుత్వ మొండి వైఖరి – రైతుకు మిగిలింది గుండెకోతే !

భారతదేశానికి 'తెల్ల బంగారం'గా పేరుగాంచిన పత్తిని పండించే రైతు నేడు అంధకారంలో కూరుకుపోయాడు. అకాల వర్షాలు, వాతావరణ మార్పుల కారణంగా ఇప్పటికే పంట నష్టంతో సతమతమవుతున్న రైతును.. ప్రభుత్వ నిబంధనలు, దళారీ వ్యవస్థ దోపిడీ మరింతగా కుంగదీస్తున్నాయి. ప్రభుత్వ విధానాలు రైతుకు కాకుండా దళారులకు అనుకూలంగా మారడం ఈ సంక్షోభానికి ప్రధాన కారణం.

**భారీ నష్టంలో పత్తి రైతులు**

ఈ ఏడాది ప్రకృతి విలయం పత్తి రైతును కోలుకోలేని విధంగా దెబ్బతీసింది. ఉమ్మడి వరంగల్, నల్లగొండ, ఖమ్మం, నాగర్‌కర్నూల్ వంటి ప్రధాన పత్తి జిల్లాల్లో అకాల వర్షాల వల్ల పంట తీవ్రంగా నాశనమైంది.

అధికారిక లెక్కల ప్రకారం: రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1.51 లక్షల ఎకరాల్లో పత్తి పంట పూర్తిగా ధ్వంసమైంది.

ప్రధానంగా దెబ్బతిన్న ప్రాంతాలు: వరంగల్‌లో 55,000 ఎకరాలు, నల్లగొండలో 23,911 ఎకరాలు, ఖమ్మంలో 22,574 ఎకరాలు, నాగర్‌కర్నూల్‌లో 18,647 ఎకరాల పంట నీటిపాలు కావడంతో వేలాది టన్నుల పత్తి నేలపాలైంది.

**ప్రభుత్వ వైఫల్యం:**

ఇంత పెద్ద నష్టం జరిగినా, రైతులకు తక్షణమే భరోసా ఇవ్వాల్సిన ప్రభుత్వం, నష్టపరిహారం అందించడంలో నిర్లక్ష్యం వహించడం వ్యవస్థాగత వైఫల్యాన్ని ఎత్తిచూపుతోంది.

**మద్దతు ధర దూరం:తేమ పేరుతో దళారుల దోపిడీ**

ప్రస్తుతం పత్తికి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర క్వింటాల్‌కు ?8,110. కానీ క్షేత్రస్థాయిలో రైతుకు దక్కుతున్న ధర మాత్రం కేవలం ?4,000 నుండి ?6,000 మాత్రమే! ఈ భారీ వ్యత్యాసానికి కారణం 'తేమ శాతం' నిబంధన.

**నిబంధనల కొర్రీ :**

కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 12% కంటే ఎక్కువ తేమ ఉన్న పత్తిని కొనుగోలు చేయమని పట్టుబడుతోంది.

**సాధ్యాసాధ్యాలు:**

నిరంతరం కురుస్తున్న వర్షాల సమయంలో, కనీసం పందిరి సౌకర్యం కూడా లేని చిన్న రైతు తేమను తగ్గించడం అసాధ్యం.

**దళారులు లాభం :**

ఇదే నిబంధనను ఆసరాగా చేసుకుని, జిన్నింగ్ మిల్లులు, దళారులు క్వింటాల్‌పై ఏకంగా ?2,000 నుంచి ?3,000 వరకు అడ్డగోలుగా కోతలు విధిస్తున్నారు. రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్న విధంగా తేమ శాతాన్ని 20% వరకు ఎందుకు అమలు చేయలేకపోతున్నారో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమాధానం చెప్పాలి.

కొనుగోలు వ్యవస్థలోని లోపాలు %-% దళారుల దోపిడీకి దారి

సీసీఐ కొనుగోళ్లు అక్టోబర్ 22న ప్రారంభమైనా, ప్రక్రియ అత్యంత మందకొడిగా సాగుతోంది.

కేంద్రాల కొరత: రాష్ట్రంలోని 320 జిన్నింగ్ మిల్లుల్లో కేవలం 143 కేంద్రాల్లోనే కొనుగోళ్లు జరుగుతున్నాయి. కొనుగోళ్ల వేగం లేకపోవడం వల్ల, రైతు తన పత్తిని దళారుల గోదాములకు తరలించక తప్పడం లేదు.

**కపాస్ కిసాన్' యాప్ గందరగోళం:**

స్లాట్ బుకింగ్ తప్పనిసరి చేసిన 'కపాస్ కిసాన్' యాప్ ద్వారా స్మార్ట్‌ఫోన్ లేని రైతులకు స్లాట్ దొరకడం లేదు. సాంకేతిక లోపాల కారణంగా, పత్తి రైతు చేతిలో ఉన్నా, ప్రభుత్వ రికార్డుల్లో లేని విచిత్ర పరిస్థితి ఏర్పడింది.

**అంతర్జాతీయ ఒత్తిడి: దేశీయ రైతుకు ద్రోహం**

పత్తి ధరలు పడిపోవడానికి అంతర్జాతీయ ప్రభావం కూడా ఉంది. కేంద్ర ప్రభుత్వం ఇటీవల అమెరికా పత్తిపై ఉన్న 11% దిగుమతి సుంకాన్ని ఎత్తివేయడం దేశీయ రైతుకు చేసిన ద్రోహం. చవకైన విదేశీ పత్తిని దేశంలోకి అనుమతించడం వల్ల మన దేశీయ మార్కెట్‌లో ధరలు పడిపోయాయి. ఇది మన రైతుకు కాకుండా, విదేశీ రైతుకు మద్దతు ఇవ్వడం ఎంతవరకు సమంజసం?

**తక్షణ చర్యలు అవసరం**

రైతు నిస్సహాయతను, మార్కెట్ అసమానతలను అంతం చేయాలంటే, ప్రభుత్వాలు తక్షణమే

నష్టపరిహారం తక్షణ విడుదల: పంట నష్టపోయిన 1.51 లక్షల ఎకరాల రైతులకు బేషరతుగా ప్రత్యేక నష్టపరిహారం ప్రకటించి, వెంటనే అందించాలి.

నిబంధనల సరళీకరణ: తేమ శాతం నిబంధనను తక్షణమే 20% వరకు పెంచాలి. కొనుగోలు కేంద్రాల వద్ద పత్తిని ఆరబెట్టడానికి ప్రభుత్వమే కనీస సదుపాయాలను కల్పించాలి.

కొనుగోళ్ల వేగవంతం: మిగిలిన జిన్నింగ్ మిల్లులకు వెంటనే అనుమతులు ఇచ్చి, కొనుగోలు కేంద్రాల సంఖ్యను పెంచాలి.

మద్దతు ధర రక్షణ : మద్దతు ధర కంటే తక్కువకు కొనుగోలు చేసే దళారులు, వ్యాపారులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుని, రైతులకు భద్రత కల్పించాలి.

రైతు అభివృద్ధే దేశానివృద్ధి , రైతు ఆర్థికంగా ఎదిగినప్పుడే దేశం అభివృద్ధిలో ముందుకు సాగుతుంది అలాంటి రైతు పట్ల నిర్లక్ష్య ధోరణి తగదు, తక్షణం ప్రభుత్వం పత్తిరైతుల సమస్యలను పరిష్కరించి వారికి భరోసా కల్పించడం ఎంతో అవసరం..

## ఖమ్మం జిల్లా పెన్షనర్ల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఖమ్మం జిల్లా ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ ఎన్నికలు ఉత్కంఠ భరితంగా శుక్రవారం రాత్రి ప్రజాస్వామిక పద్ధతిలో బ్యాలెట్ ద్వారా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల అధికారిగా మైస నాగయ్య పరిశీలకులుగా ప్రహ్లాద రావు వ్యవహరించారు. జిల్లా అధ్యక్షులుగా మేదరమెట్ల సుబ్బయ్య ప్రధాన కార్యదర్శిగా తాళ్లూరి వేణు ఆర్థిక కార్యదర్శిగా రాయల వెంకటనారాయణ తోపాటు జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా వి చెంచిరెడ్డి ఉపాధ్యక్షులుగా సాధినేని పూర్ణచంద్రరావు పి సాంబశివరావు ఆర్ దుర్గా దేవి కార్యదర్శిగా టీ జనార్ధన్ రావు ఎస్ లక్ష్మీపతిరావు జాయింట్ సెక్రటరీగా కాజా మొయినుద్దీన్ పి జానయ్య ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బి ఉపేందర్ రావ్ డి రఘుపతి రెడ్డి ఎస్ సుగుణ రాజేంద్రన్ ప్రచార కార్యదర్శిగా బి కృష్ణారెడ్డి రాష్ట్ర కౌన్సిలర్ గా సి బాబురావు కె రామ్మోహన్రావు వద్ద శ్రీనివాసరావు. అనంతరం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం సుబ్బయ్య తాళ్లూరి వేణు మాట్లాడుతూ ప్రభుత్వం పెన్షనర్లకు ఇచ్చిన హామీ మేరకు రిటైర్డ్ ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలను వెంటనే విడుదల చేయాలని పెన్షనర్ల ఆరోగ్య కార్డులను అన్ని ఆసుపత్రులలో అమలయ్యే విధంగా ఒప్పందం మేరకు ఈ నెల 30లోగా ఉత్తర్వులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్లోని కరువు భత్యం పి అర్ సి ప్రయోజనాలు తదితర దీర్ఘకాలిక పెండింగ్ సమస్యల పరిష్కారం కొరకు వెంటనే ప్రభుత్వం వెంటనే రిటైర్డ్ ఉద్యోగుల సంఘంతో సమావేశం ఏర్పాటు చేసి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా సంఘ కార్యవర్గ ఎన్నికలలో ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి తల్లాడ పెనుబల్లి వైరా ఏనుకూరు మధిర ఎర్రుపాలెం నేలకొండపల్లి కూసుమంచి ఖమ్మం నగరంలోని నాలుగు శాఖల బాధ్యులు ఈ ఎన్నికలలో పాల్గొన్నారు.

## హస్తం నాయకుల మానవతా దృక్పథం

**పలిమెల మండలంలో ఉచితంగా స్వెటర్ల పంపిణీ**

**క్రైమ్ మిర్రర్, పలిమెల:** తెలంగాణ రాష్ట్ర ఐటీ, వాణిజ్యం మరియూ ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరియూ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు చెన్నూరి వెంకటస్వామి (కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు పలిమెల), చెన్నూరి రాజేందర్, చెన్నూరి సుధాకర్ గార్ల ఆధ్వర్యంలో స్వెటర్ల పంపిణి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మారుమూల ప్రాంతం అయినటువంటి పలిమెల మండలంలోని లెంకలగడ్డ గ్రామంలో చెన్నూరి వెంకటస్వామి మరియు వారి సోదరులు రాజేందర్, సుధాకర్ గార్ల ఆధ్వర్యంలో నిరుపేదలకు, వికలాంగులకు, వృద్ధులకు, ఉచితంగా స్వెటర్లు పంపిణీ చేయడం పట్ల పలుగురు కృతజ్ఞతా భావంతో అభినందనలు తెలియజేశారు.





# వీరయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

అంతటి పారిజాత నరసింహ గౌడ్

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన గుంటోజు వీరయ్య అనారోగ్యంతో మృతి చెందాడు మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపిన ప్రకారం మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్ 5000 ఆర్థిక సాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి గారు, మాజీ సర్పంచ్ దేశగోని మల్లమ్మ గారు పాల సంఘం చైర్మన్ మారగొని యాదయ్య గారు కాంగ్రెస్ పార్టీ నాయకులు , బేకుల అంజిరెడ్డి, అంతటి రాజు, కాటం సత్తయ్య, దేశగోని మల్లేష్, ,అంశల శ్రవణ్ కుమార్, గోలి మహేష్ ,గోలి నరేష్, ముదుపు యాదిరెడ్డి, దొండ యాదయ్య, చెరుకు నరేష్ , మంకాల శీను , చికిలమెట్ల రాజశేఖర్ ,బైక్ కానీ స్వామి,కుటుంబ సభ్యులు , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఊరురా వాడ వాడలా.. అయ్యప్ప శరణుఘోష

ఆలయాలకు ఆధ్యాత్మిక శోభ

ప్రారంభమైన అయ్యప్ప దీక్షలు

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** స్వామియే.. శరణమయ్యప్ప... అనే శరణుఘోష వినిపించే రోజులివి. అయ్యప్ప నామంతో భక్తకోటి పులకించే సమయమిది.. కఠోర దీక్షలో నియమావళిని ఆచరిస్తూ స్వామి సేవలో తరించే కాలమిది. హరిహరాదులకు అత్యంత ప్రీతికరమైన మాసం కార్తీకం. ఈ



మాసాంతం ఆలయాలు నిత్య పూజలతో, భక్తులతో, దీక్ష తీసుకున్న స్వాములతో సందడిగా కన్పిస్తాయి. ఊరురా.. వాడ వాడలా అయ్యప్ప శరణుఘోష వినిపిస్తుంది. 'స్వామియే శరణమయ్యప్ప'%% అంటూ భక్తకోటి శబరిమల వైపు అడుగులు వేసేందుకు దీక్ష పూనుకున్నారు. శరీరాన్ని, మనస్సును చెడు నుంచి మంచి మార్గం వైపు మళ్లించేవే ఈ దీక్షలు. దాంట్లో భాగంగా ఈ మాసంలో స్వామియే శరణం అంటూ అయ్యప్ప మండల దీక్ష మార్గాన్ని అన్వేషించేవారు, సన్మార్గంలో జీవన యాత్ర సాగించాలనుకునే వారు విధిగా జీవితకాలంలో ఒక్కసారైనా శబరిమలై యాత్రచేసి అయ్యప్పను దర్శించుకోవాలని ఆకాంక్షిస్తుంటారు.

# పాలకులు మారిన ప్రజల బతుకులు మారలే

ప్రజల కష్టమంతా విద్య, వైద్యానికి సరిపోవడం లేదు

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా



**భువనగిరి, నవంబర్ 15(క్రైమ్ మిర్రర్):** దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్నా, పాలకులు మారిన ప్రజల యొక్క ఆర్థిక, సామాజిక పరిస్థితుల్లో మార్పు మాత్రం రాలేదని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ అన్నారు. ప్రజలు ఆరు కాలం కష్టపడితే వచ్చిన డబ్బులు మొత్తము విద్య, వైద్యానికి సరిపోవడంలేదని ఆవేదన వెలిబుచ్చారు. శనివారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ ఒక్కొక్క ఇంట్లో ఇద్దరు ముగ్గురు కాపురాలు చేస్తున్న పరిస్థితి ఉన్నదని గత 20 సంవత్సరాలుగా ప్రభుత్వాలు ఒక్కరి కూడా ఇంటి స్థలం ఇచ్చిన దాఖలాలు లేవని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటి స్థలం ఉంటే ఇందిరమ్మ ఇల్లు అంటున్నారు తప్ప ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలం ఇచ్చి అందరికీ ఇండ్లు ఇచ్చే పరిస్థితి లేదని అన్నారు. అనాజిపురం గ్రామంలో చాలా వార్డులలో మురికి కాలువల సమస్య ప్రధానంగా ఉన్నదని వాటికి తక్షణం నిధులు కేటాయించి నిర్మాణం చేయాలని అన్నారు. ఇండ్లపై నుండి విద్యుత్తు లైన్లు పోవడం వల్ల ప్రమాదాలకు ప్రజలు గురవుతున్నారని అన్ని వార్డులను సర్వే చేసి ఇండ్ల పైనుండి వెళ్లిన విద్యుత్తు లైన్లను తొలగించాలని అధికారులను కోరారు చేశారు. ప్రభుత్వము ప్రధానంగా ప్రజలకు అత్యంత కీలకంగా ఉపయోగపడేది విద్య, వైద్యమని చాలా మంది పేదలు తమ పిల్లలను ప్రైవేటు రంగంలో డబ్బులు పెట్టి చదివించలేక, ప్రైవేటు వైద్యము చేయించుకోలేక అప్పుల పాలవుతున్నారని చివరికి ప్రాణాలు కూడా పోగొట్టుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వము విద్య, వైద్యము ప్రభుత్వ రంగంలో అందించాలని, ప్రజల యొక్క సామాజిక, ఆర్థిక స్థితిగతులలో మార్పు రావడానికి తగిన చర్యలు చేపట్టాలని నర్సింహ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు ఎదునూరి మల్లేష్ , మండల కమిటీ సభ్యులు కొండపురం యాదగిరి , శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేశ్ , సభ్యులు బొల్లెపల్లి స్వామి , గంగాధరి రాజు , గంగాదారి భాను ప్రకాష్ , వెంకట్ స్వామి, మహేందర్, యండి అజ్జు తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ లోని నాగులకుంటను సుందరీకరణ చేయాలి

సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, గోశిక కరుణాకర్



**చౌటుప్పల్.నవంబర్ 15. క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల మున్సిపాలిటీలోని నాగులకుంటను సిపిఎం పార్టీ చౌటుప్పల్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం సందర్శించి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, గోశిక కరుణాకర్ లు మాట్లాడుతూ... చౌటుప్పల మున్సిపాలిటీలో నడి బొడ్డున నాగులకుంటగా 100 సంవత్సరాల క్రితం ఏర్పడినటువంటి కుంట వర్షం నీరుతో మాత్రమే ఉండేదని కానీ ఇప్పుడు కుంటలోకి చుట్టూ మురికి నీరు కుంటలోకి రావడం వల్ల కుంట నుండి అలుగు వెళ్లకుండా ఆ నీరు మొత్తం మురికితో మారిపోయి దుర్గంధం, దోమలు, పందులు, విపరీతముగా సంచరించడం వల్ల చుట్టుపక్కల కాలనీ ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలక మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో నాగులకుంటను సుందరీ కరణ చేస్తామని చెప్పి కొంత మేరకు చేసి వదిలేయడం వల్ల నాగులకుంట మొత్తం చెత్తతో నిండి దుర్గంధాన్ని వెదజల్లుతుందని ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి ఆ మురుగునీరుని తొలగించి చుట్టూ పచ్చని చెట్ల తోటీ పార్కు గా ఏర్పాటు చేయాలని అధికారులను కోరుతూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్,సీనియర్ నాయకులు బండారు నరసింహ,బత్తుల దాసు, రాజు, శ్రీను, కాలనీవాసులు పాల్గొనడం జరిగింది.

# డివైఎఫ్ఐ 17వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ 17వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి మల్లం మహేష్ డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ నల్గొండ జిల్లా 17వ మహాసభలను నవంబర్ 20 21 తేదీలలో తిప్పర్తి మండల కేంద్రంలో నిర్వహిస్తున్నామని, ఈ మహాసభలను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ పిలుపునిచ్చారు. నకిరేకల్ లో జిల్లా మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ డివైఎఫ్ఐ దేశభక్తి భావాలతో దేశ సమైక్యత సమగ్రత కోసం పాటుపడుతుంది, మా దేహం ముక్కలైన దేశం ముక్కలు కానీవం అంటూ 46 ఏళ్లుగా దేశ రక్షణకై అనేక త్యాగాలు చేసింది డివైఎఫ్ఐ. అట్లాంటి దేశభక్తి గల డివైఎఫ్ఐ సంఘం 17వ నల్గొండ జిల్లా మహాసభలు అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణం లో నవంబర్ 20, 21 తేదీలలో తిప్పర్తి మండల కేంద్రంలో దాదాపు 400 మంది ప్రతినిధులతో మహాసభలను నిర్వహించడం జరుగుతుంది. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగ శాతం పెరిగిందన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం యువతని మత విద్వేషాలు రెచ్చగొట్టి ఉద్యోగాల మాట ఎత్తకుండా కాలం వెళ్లదిస్తుంది. కేంద్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు అన్నిటిని భర్తీ చేయాలన్నారు. ఈ మహాసభలో భవిష్యత్తు కర్తవ్యాలను చర్చించి పోరాటాల రూపకల్పన చేయనున్నాం. ఈ మహాసభలకు యువతి యువకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాల్సిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు చెరుకు రమేష్, అక్కనపల్లి రాము, దాసరి శంకర్,సాయి, నితిన్, సతీష్, శ్రీకాంత్, శివ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు





# దాతృత్వాన్ని చాటుకున్న సుర్వి నరసింహ గౌడ్

**చౌటుప్పల్.నవంబర్ 15. క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం తాళ్లసింగారం గ్రామంలో రెండవ వార్డులో ఇటీవల మరణించిన మట్టపల్లి యాదయ్య కుటుంబానికి తాళ్ల సింగారం మాజీ సర్పంచ్, చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ శనివారం మృతుని కుటుంబ సభ్యుల్ని పరామర్శించి వారికి 100 కేజీల బియ్యం అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దొనకొండ కృష్ణ, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపల్లి శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొనకొండ బాలయ్య, బొంగు లక్ష్మయ్య, గ్రామ పెద్దలు దొనకొండ శీను, మట్టపల్లి యాదగిరి, నాగిళ్ల భూపాల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వీరయ్య కు నివాళులర్పించిన సిపిఎం నాయకులు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:**వెలిమినేడు గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ సభ్యులు కా,గుంటోజు వీరయ్య ( 63) మరణం పట్ల ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి వారు శనివారం నాడు సిపిఎం బృందం తో కలిసి వెళ్ళి, వీరయ్య మృతదేహం పై ఎర్రజెండా కప్పి, పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ వీరాభిమాని వీరయ్య మరణం సిపిఎం పార్టీ కి తీరని లోటని అన్నారు.వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.వీరయ్యకు భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వెల్లంకి మాజీ సర్పంచ్ కూరెళ్ళ నర్సింహా చారి, సిపిఎం మండల నాయకులు నెలికంటి నర్సింహా,అరూరి శ్రీను,బొంతల ఉపేందర్ రెడ్డి,శంభయ్య, నాతి వెంకట్రామయ్య,దేశబోయిన లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.



# భవిష్యత్ శాస్త్రవేత్తలుగా విద్యార్థులు ఎదగాలి

- విశాల భారతి హైస్కూల్లో విద్యార్థులచే వైజ్ఞానిక ప్రదర్శన...
- డి ఆర్ డి ఓ శాస్త్రవేత్త విశ్వాస్ చంద్ర

**చౌటుప్పల్.నవంబర్ 15. క్రైమ్ మిర్రర్ :** విద్యార్థులు విద్యార్థి దశ నుండే శాస్త్ర సాంకేతిక రంగం అంతరిక్ష ప్రయోగాలపై మక్కువ పెంచుకొని కష్టపడి చదివి భవిష్యత్తు శాస్త్రవేత్తలుగా ఎదగాలని డిఆర్డిఓ శాస్త్రవేత్త విశ్వాస్ చంద్ర అన్నారు. శనివారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ గాయత్రి ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విశాల భారతి హై స్కూల్ లో ఎడ్యూ ఎక్స్ పో వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తయారు చేసిన వైజ్ఞానిక పరికరాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిఆర్డిఓ శాస్త్రవేత్త విశ్వాస్ చంద్ర, లీడ్ అకాడమిక్ అడ్వైజర్ ఆడెపు నిఖిల్ పాల్గొని విద్యార్థులు తయారుచేసిన విజ్ఞాన శాస్త్ర పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ శాస్త్రవేత్త విశ్వాస్ చంద్ర మాట్లాడుతూ... చంద్రయాన్ 3 ప్రయోగంలో తాను భాగస్వామిగా ఉన్నానని తెలుపుతూ రోవర్ ప్రజ్ఞాన్ పరికరం పని చేసే విధానాన్ని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు శాస్త్రవేత్తలుగా కావడానికి సలహాలను ఇచ్చి వారికి దిశాది నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వీసం చైతన్య క్రాంతి వర్ధన్ రెడ్డి, పాఠశాల





ప్రధానోపాధ్యాయులు కోడెల ఆంజనేయులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కుంట్లగూడెం గ్రామ సమస్యలను పరిష్కరించాలి

- సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు

**చౌటుప్పల్.నవంబర్ 15. క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండల పరిధిలోని కుంట్ల గూడెం గ్రామంలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ పిలుపు మేరకు సిపిఎం "గ్రామీణ స్థానిక సర్వే" లో భాగంగా కుంట్ల గూడెం గ్రామంలో గుర్తించిన స్థానిక సమస్య లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, వీధిలైట్లు వంటి సమస్యలను అలాగే ఇతర గ్రామ పంచాయితీ ఎస్ లింగోటం గ్రామంలో సర్వే చేసి గుర్తించిన సమస్యలపై పార్టీ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వము గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు రెండు లక్షల రుణమాఫీ, వికలాంగులకు 3000 నుంచి 6000, వితంతువులకు, ఒంటరి మహిళలకు 2000 నుంచి 4000 పింఛన్, ఉపాధి హామీ కూలీలకు 12,500, మహిళలకు 2500 లు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న హామీలు అమలు చేయాలని నువ్వు తోని డిమాండ్ చేశారు. గ్రామంలో స్థానిక సమస్యలు వలిగొండ రోడ్డు కుంట్లగూడెం గ్రామం నుంచి సింగరాయి చెరువు, మందోల గూడెం, తూర్పుగూడెం ఎంజీఎం చౌటుప్పల రోడ్డు



వరకు బీటీ రోడ్డు గుంతల మయంగా మారిందణి దాన్ని పూర్తి చేయాలన్నారు. గ్రామంలో సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తి చేయాలన్నారు. గ్రామంలో దోమల సమస్యతో ప్రజలు డెంగ్యూ,మలేరియా రోగాలకు గురవుతున్నారని తక్షణమే అధికారులు స్పందించి గ్రామ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు షావుకారి రాజు, శాఖ కార్యదర్శి కంచర్ల రాజు, గంగాదేవి లింగస్వామి, ఎడ్ల కనకయ్య, కంచర్ల శంకర్, గంగాదేవి రాజు, కంచర్ల దినేష్,ఎడ్ల స్వామి, కానుగు ఎల్లమ్మ, కంచర్ల అనుప్రియ, కంచర్ల అక్షయ, పార్టీ సభ్యులు, డివైఎఫ్ఐ,ఎస్ఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల ఆర్థిక దోపిడిపై విచారణ జరిపించాలని వినతిపత్రం

- ఫీజుల ఆర్థిక దోపిడీపై విద్యార్థులకు అండగా ఉంటానని చమర్తి జగన్ మోహన్ రాజు భరోసా

**రాజంపేట, నవంబర్ 15(క్రైమ్ మిర్రర్):** ఫీజు రియంబర్స్మెంట్ కు సంబంధం లేకుండా విద్యార్థులంతా కళాశాల యాజమాన్యానికి ఫీజులు కట్టడమైనది.కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఫీజు రియంబర్స్మెంట్ కళాశాల యాజమాన్యంకే చెల్లించడమైనదని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేసారు. రాజంపేట పట్టణంలోని తన క్యాంపు కార్యాలయం నందు టిఎన్ఎస్ఎఫ్ - ఎస్ఎఫ్ఐ - పిడిఎస్యూ విద్యార్థి సంఘం నాయకులతో కలిసి ఏఐటిఎస్ విద్యార్థులు నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజుకి వినతిపత్రం అందజేశారు.అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల 2021-2025 బ్యాచ్ కు చెందిన %ళి%క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్%రి% పేరుతో ఒక్కొక్క విద్యార్థి దగ్గర ? 15,000 లను కళాశాల యాజమాన్యం తీసుకున్నదని విద్యార్థులు నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు దగ్గర ఆవేదన



వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ విద్యార్థులకు అండగా ఉంటానని,మంత్రి నారా లోకేష్ దృష్టికి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా కల్పించారు.

# నార్సింగి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో పలు అభివృద్ధి పనుల ప్రారంభం

**ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్**

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రభుత్వ పాఠశాలల్లో పేద, మధ్య తరగతి విద్యార్థులు చదువుకుంటారని వారికి కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పనకు తనవంతు బాధ్యతగా కృషి చేస్తున్నానని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. శనివారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పింక్ టాయిలెట్స్ రూ.10 లక్షలతో నార్సింగి ముఇన్సపల్ నిధులతో నిర్మించడం జరిగిందన్నారు. సీఎస్ఆర్ కింద్ర వంశీరామ్ వినీల్ వెంచర్స్ వారు 10 లక్షల రూపాయలతో 60కే లీటర్ల సామర్థ్యం గల సంపు నిర్మించారన్నారు. సఖే టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్, ఎస్ఆర్ ఇన్నోవేషన్, కేజీరెడ్డి కాలేజీ వారి సంయుక్త భాగస్వామ్యంతో ఎన్‌సినేటర్‌ను ఇన్స్టాల్ చేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంలో తమ ప్రభుత్వం నిబద్ధతను తెలియజేస్తుందన్నారు. ఈ అభివృద్ధి పనులు పాఠశబూలలలో విద్యార్థుల సౌకర్యాన్ని మరింత పెంచుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి అగ్రికల్చర్ మార్కెట్ చైర్మన్ కోట వేణుగౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటి చైర్మన్ తలారి మల్లేస్, మున్సిపల్ కమిషనర్ టి.కృష్ణమోహన్‌రెడ్డి, డిఈఈ నరేష్‌కుమార్, ఏఈ శ్రీనివాస్, మాజీ వైస్ చైర్మన్ జి.వెంకటేష్‌యాదవ్, మాజీ కౌన్సిలర్ ఉషారాణి, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.






# మజ్లీస్ పక్కా సెక్యూలర్ పార్టీ

**ఏఐఎంఐఎం పార్టీ అధ్యక్షుడు ఎంపీ అసదుద్దీన్ ఒవైసి**



**గండిపేట(క్రైం మిర్రర్):** మస్లీజ్ పార్టీ పక్కా సెక్యూలర్ పార్టీ అని, దళిత, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం పాటుపడుతుందని ఏఐఎంఐఎం పార్టీ అధ్యక్షుడు ఎంపీ అసదుద్దీన్ ఒవైసి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో తాము మద్దతు తెలిపిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్‌ను గెలిపించినందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. బీహార్‌లో మా పార్టీ అభ్యర్థులు ఐదు సీట్లు గెలిపించడం శుభపరిణామం అన్నారు. బీహార్ ప్రజలకు కూడా ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ఆర్‌జేడీ, బీజేపీని అడ్డుకోలేదు అని నేను ముందే చెప్పానన్నారు. ఇప్పుడు కూడా అదే చెప్తున్నా ఈ ఎన్నికల్లో విజయం సాధించిన ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్‌ఎస్‌కు ప్రజల్లో ఆదరణ పూర్తిగా తగ్గిపోయిందన్నారు. బీఆర్‌ఎస్‌ను నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. ఎంఐఎం పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలన్నారు. కొందరు తనను తిడితే విమర్శిస్తే వారికి, పార్టీలో బలం పెరుగుతుందని అనుకుంటున్నారన్నారు. అజరుద్దీన్ కోసం.. అసదుద్దీన్‌పై తీస్తున్నారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కాల్ చేశారని ధన్యవాదాలు తెలిపారన్నారు. మరింత తెలంగాణ అభివృద్ధి చేస్తామని చెప్పారన్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. తమ పూర్తి మద్దతు వారికి ఉంటుందని స్పష్టం చేశారు.

# విష్ణు ఉన్నత పాఠశాలలో బీహెచ్‌ఈఎల్ క్లస్టర్ స్థాయి వాలీబాల్ పోటీలు

**నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 15:** బివిఆర్‌ఐటి నర్సాపూర్ ప్రాంగణంలో బీహెచ్‌ఈఎల్ క్లస్టర్ స్థాయి వాలీబాల్ పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ విష్ణు విద్యా సంస్థల అధినేత విష్ణు రాజు, వైస్ ఛైర్మన్ రవి చంద్రన్, రాజు గోపాల్ లు హాజరయ్యారు. వారితో పాటు వైస్ ప్రిన్సిపాల్ రమేష్, బాపిరాజు, పాఠశాల ప్రిన్సిపాల్ నాగ జ్యోతి, వైస్ ప్రిన్సిపల్ విశ్వనాథ్, వ్యాయదు ఉపాధ్యా ములు పాల్గొన్నారు. మొదటగా ఉదయం 9:00 గంటలకు ఛైర్మన్ విష్ణు రాజు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. బి.వి.రాజు చిత్ర పటానికి పూల మాల సమర్పించారు. ఈ వాలిబాల్ పోటీలకు క్లస్టర్ స్థాయిలో మొత్తం 25 పాఠశాలల నుండి విద్యార్థులు 275 మంది హాజరయ్యారు. అందులో విజేతలుగా నిలిచినవారు. విష్ణు ఉన్నత పాఠశాల విద్యార్థులు విన్నర్ గా నిలిచారు. రన్నర్ గా రత్నపురి విద్యాలయ విద్యార్థులు నిలిచారు. వారికి బివిఆర్‌ఐటి డైరెక్టర్ లక్ష్మీప్రసాద్ చేతుల మీదుగా విజేతలకు ట్రోపి అందజేశారు. ఈ కార్యక్రమాన్ని వ్యాయము ఉపాధ్యాయులు వెంకటేష్, రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.








# ఎల్వర్తి వాసి కావలి రాఘవేందర్‌కు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ పట్టా

**శంకర్‌పల్లి: నవంబర్ 15:** శంకర్‌పల్లి మండల పరిధిలోని ఎల్వర్తి గ్రామానికి చెందిన కావలి రాఘవేందర్ తెలుగు సాహిత్యంలో చేసిన విస్తృతమైన పరిశోధనకు గాను ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రతిష్ఠాత్మక డాక్టరేట్ (పీహెచ్ డీ) పట్టాను ప్రకటించింది. శనివారం హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం పరీక్షల విభాగం ఈ మేరకు అధికారికంగా ప్రకటించింది. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం ఉప కులపతి ఆచార్య సూర్యాధనంజయ్ పర్యవేక్షణలో కావలి రాఘవేందర్ "సాహిత్య చరిత్రలు – తెలంగాణ సాహిత్యం" అనే అంశంపై పరిశోధన చేశారు. డాక్టరేట్ పట్టా సాధించిన సందర్భంగా కావలి రాఘవేందర్ కి అధ్యాపకులు, కుటుంబ సభ్యులు, మిత్రులు, సాహితీవేత్తలు, బంధువులు, గ్రామస్థులు ప్రశంసలు, అభినందనలు తెలిపారు.

# బిజెపి నాయకుల సంబరాలు



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపల్ పరిధిలో బిజెపి గెలుపుకు పురస్కరించుకొని బీజేపీ పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో బీహార్ ఎన్నికల్లో ఫలితాలు ఎన్డీఏ ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో ఘన విజయం సాధించింది 243 సీట్ల గాను 202చోట్ల గెలిచి అఖండ విజయం సాధించింది ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఓట్ చోరీ నినాదంతో బీహార్ ఓటర్లు మభ్య పెట్టాలని చూసిన బీహార్ ప్రజలు ఎన్డీఏ ప్రభుత్వాన్ని నరేంద్ర మోడీ అభివృద్ధి చూసి సంపూర్ణ మెజార్టీ ఇచ్చినందుకు బీహార్ పట్టణ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ రాబోయే పలు రాష్ట్రాల ఎన్నికల్లో నరేంద్ర మోడీ సారధ్యంలో బీజేపీ అఖండ విజయం సాధిస్తుందని దిమతో నేడు చిట్యాల పట్టణ కేంద్రంలో పట్టణ ప్రజలకు సీట్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్ బీజేపీ కిసాన్ మోర్చా మాజీ అధికార ప్రతి నిది చికిలం మెట్ల అశోక్ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కన్నె బోయన మహాలింగం జిల్లా మాజీ కార్యదర్శి బోడిగే అశోక్ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె వెంకన్న బీజేపీ సీనియర్ నాయకులు కంచర్ల శంకర్ రెడ్డి కన్నె బోయన మురళి కృష్ణ దామరోజు నాగరాజు పాలకూరి వెంకన్న సతీష్ తదితరులు పాల్గొన్నారు

# మా డబ్బు జమ అయ్యేవరకు పోరాడుతాం...!

- ఫీజు రియంబర్స్మెంట్లో కోత పెట్టిన డబ్బులు వెంటనే జమ చేయాలి
- అన్నమాచార్య కళాశాల గేట్ వద్ద విద్యార్థుల ఆందోళన కార్యక్రమం
- ప్లేస్మెంట్ పేరిట ఒక విద్యార్థి నుంచి పదివేల రూపాయలు వసూలు చేసిన యజమాన్యం
- డబ్బు జమ కాలేదని ఆ వ్యక్తి మా ఉద్యోగి కాదని కాలేజ్ యజమాన్యం జవాబు
- విద్యాశాఖ అధికారులు కాలేజీ పై చర్యలు తీసుకోవాలి విద్యార్థుల డిమాండ్

**రాజంపేట, నవంబర్ 15(క్రైమ్ మిర్రర్):** బోయినపల్లి అన్నమాచార్య యూనివర్సిటీలో 2021-2025 సంవత్సరంకు చెందిన విద్యార్థుల దగ్గర నుంచి ప్లేస్మెంట్ ఇప్పిస్తామని 900 పైగా విద్యార్థిల దగ్గర నుంచి 15వేల రూపాయలను ప్లేస్మెంట్ ఆఫీసర్ శ్రీనివాసరావు వ్యక్తిగత బ్యాంక్ అకౌంట్కు జమ చేయడం జరిగింది. అయితే కళాశాల యాజమాన్యం అతని దగ్గర నుంచి రెండు సంవత్సరాలు కావస్తున్న డబ్బు అడగకపోవడంతో డబ్బు మొత్తాన్ని తీసుకొని పరారయ్యాడు. అయితే ప్రతి సెమిస్టర్కు ఫీజు కడితేనే హాల్ టికెట్ ఇస్తామని చెప్పడంతో విద్యార్థులు ఫీజు కట్టి హాల్ టికెట్ తీసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.గత ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ మీద డబ్బులను టిడిపి ప్రభుత్వం గత నెల 29న కాలేజ్ అకౌంట్లోకి జమ చేసింది. శ్రీనివాసరావు ప్రతి విద్యార్థి దగ్గర 15000 తీసుకొని పరారవడంతో అతను ఏం చేయలేక ప్రభుత్వం విడుదల చేసిన ఫీజు రింబర్స్మెంట్ డబ్బు 34350 రూపాయలలో 15000 రూపాయలు కోత పెట్టి విద్యార్థుల ఖాతాల్లో జమ చేసింది. ఇది గమనించిన విద్యార్థులు శనివారం కళాశాల గేటు వద్ద భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టారు. యజమాన్యాన్ని మాకు



తెలియకుండా కోత పెట్టారని ప్రశ్నించగా మీరు శ్రీనివాసరావుకు ప్లేసెమెంట్ ట్రైనింగ్ కు జమ చేశారు ఆయన మా ఉద్యోగి కాదు అంటూ యాజమాన్యం బకాయించినట్లు విద్యార్థులు తెలిపారు. నోట్ డ్యూ పత్రంలో అన్ని సంతకాలు చేశారు కానీ ఎందుకు ఈ నాటకం అని ప్రశ్నించారు.విద్యార్థి డబ్బులు పూర్తిగా తిరిగి వచ్చేవరకు పోరాడుతామని అన్నారు. దీనిపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, విద్యాశాఖ అధికారులు వెంటనే విచారణ చేపట్టి తమకు రావలసిన డబ్బును వచ్చేలా చూడాలని విద్యార్థుల కోరారు.


## శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం ఘనంగా విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

**హాజరై పూజలు చేసిన రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్గౌడ్**

**గండిపేట(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్షాకోట్ శాంతినగర్ కాలనీ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో లక్ష్మీగణపతి, రామలింగేశ్వర దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా జరిగాయి. ఈ మహోత్సవానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మాజీ డిప్యూట మేయర్ పూలపల్లి రాజేందర్రెడ్డి, మాజీ కార్పొరేటర్ సంతోషిరాజిరెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ముదిరాజ్, పీఏసీఎస్ చైర్మన్ రాందాస్ముదిరాజ్, 16వ వార్డు ఇన్చార్జ్ టింకురెడ్డి, మాజీ ఎంపీటీసీ సంతోష్ముదిరాజ్, మాజీ వార్డు సభ్యులు రవికాంత్రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## నార్సింగిలో ఘనంగా అయ్యప్ప 18వ మహాపడి పూజ



**గండిపేట(క్రైం మిర్రర్):** స్వామి శరణం... అయ్యప్ప శరణం... శరణం శరణం స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణతో మారుమోగింది అయ్యప్ప స్వామి 18వ మహాపడి పూజ కార్యక్రమానికి ఆనంద్ అంబుజా తాంత్రికైలు అలాగే ఆనంద్ గురుస్వామి గురువయ్య గురుస్వామి ఆధ్వర్యంలో మహాపడి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి హెూమం, కుమారస్వామి పూజ నిర్వహించి అయ్యప్ప స్వామికి పూలు, పండ్లు, నూతన వస్త్రాలు సమర్పించి పూజలు నిర్వహించారు. ముందుగా అయ్యప్ప విగ్రహానికి అభిషేకాలు చేసి స్వామి వారిని పూలతో అలంకరించారు. అనంతరం 18 మెట్లపై ఏర్పాటు చేసిన కర్పూర హారతిని వెలిగించారు. అయ్యప్ప భజన మండలి ఆలపించిన భక్తి గీతాలు అందరిని ఆకట్టుకున్నాయి. భక్తి పాటలతో అయ్యప్ప స్వాములు ఎంతో ఆనందంగా ఉల్లాసంగా ఆడిపాడారు. ఈ పూజా కార్యక్రమంలో అశోక్ గురుస్వామి, గురువయ్య గురుస్వామి, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్కుమార్, బీసీ సెల్ అధ్యక్షులు అంకం శ్రీనివాస్ నేత, భోగాల శ్రీనివాస్, నరహరి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ శిరిడి సాయిబాబా దేవాలయంలో

- శివ పంచాయతన విగ్రహ ప్రతిష్టాపన

**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 15(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని గుడి గుట్ట శిరిడి సాయిబాబా దేవాలయంలో శ్రీశ్రీశ్రీ శంఖారానంద స్వామీజీ ఆధ్వర్యంలో భాగ్యం జంగయ్య రమాదేవి పుణ్య దంపతులచే శివ పంచాయతన విగ్రహ ప్రతిష్టాపన నిర్వహించడం జరిగింది. సంధ్యా కాలము లోదీపార్చన జరిగినది .శ్రీశ్రీశ్రీ దయానంద స్వామి షాద్నగర్ రామకోటి మలయాళ ఆశ్రమ పీఠాధిపతులు, శ్రీశ్రీశ్రీ జయదేవనంద స్వామి తాడిపత్రి ఆశ్రమం, సోలాపూర్ గాజుల శ్రీనివాసులు పద్మ బ్రాహ్మణ పంతులు,ఏలే వాసుదేవ్ పంతులచే శివపంచాయతన విగ్ర ప్రతిష్టాపన జరిగినది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, గ్రామ భక్తులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లకు మరమ్మత్తులు చేయించాలంటూ వినతి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నంది హిల్స్ నుండి బి.యన్.రెడ్డి నగర్ కి వెళ్లే దారి ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల దెబ్బ తినడంతో ఈ ప్రాంతం గుండా వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఇది దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టాలంటూ కాలనీవాసులతో కలిసి కమిషనర్కి వినతి పత్రం ఇచ్చిన భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి ధ్యాసాన్ని తిరుపతిరెడ్డి. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు లిక్కీ కృష్ణారెడ్డి, ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శంకర్ గుప్తా, మురళి చారి తదితరులు పాల్గొన్నారు.

బడంగ్ పేట్ కార్పోరేషన్ లోని బడంగ్ పేట్ మున్సిపల్ గ్రౌండ్ లో సికీ సమాజ్ స్పోర్ట్స్ క్లబ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆలిండియా వాలిబాల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, ఏఐసీసీ విచార్ విభాగ్ కో ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, బొల్లపల్లి కుమార్, గిరి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు– (బాలాపూర్ క్రైమ్ మిర్రర్)



# పేద, ధనిక తార తమ్యం లేకుండా సమయస్ఫూర్తితో కొనసాగేదే స్నేహం.!

### గణేష్ సాగరకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మిత్రబృందం.!

**ఎల్బీనగర్ క్రైమ్ మిర్రర్ నవంబర్ 15:** యాదాద్రి భువనగిరి జిల్లా వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్ పుట్టినరోజు సందర్భంగా సాగర్ కన్స్ట్రక్షన్ ,బిల్డర్ సూధం శేఖర్ సాగర్ మాట్లాడుతూ మంచి హితుడు స్నేహితుడు అవుతాడు జాతి, మత, పేద, ధనిక తారతనం లేకుండా సమయస్ఫూర్తితో సాగేదే స్నేహం, జీవితంలో మనం చేసే పనిలో ఎంత బిజీగా ఉన్నా వారంలో ఒకరోజు స్నేహితులు అందరూ కలిసి సరదాగా గడపాలనే ఒక నిబంధనను తీసుకొచ్చి ప్రతివారం స్నేహితులం కలిసేలా కృషి చేసిన మా మిత్రుడు గొల్లూరి గణేష్ సాగర్ జన్మదినం సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సాగర్ కన్స్ట్రక్షన్,బిల్డర్



సూదాం శేఖర్ సాగర్, ఎల్బీనగర్ క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఏలే భాస్కర్, అక్కనపల్లి వీరయ్య, కల్లెట్ల నర్సింగ్ సాగర్, చెన్నప్ప తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# గుర్రం లక్ష్మారెడ్డి పార్థివ దేహానికి నివాళులు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ గుర్రంగూడ కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి ఆకస్మిక మృతి చెందిన విషయం తెలుసుకొని మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల మనిషి మన మధ్యలేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఎల్లప్పుడూ ప్రజా సమస్యలపై మాత్రమే మాట్లాడే నాయకులు ఈరోజు లేరనే వార్త నమ్మశక్యం కానిదని, వారి పవిత్ర ఆత్మకి శాంతి చేకూరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ విచార్ విభాగ్ కో ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి,



పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, జక్కిడి విష్ణువర్ధన్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, బొల్లపల్లి కుమార్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలన్న తపనతో అందరికీ మంచి చేస్తూ ఓ మహా యజ్ఞాన్ని నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నా

**కరీంనగర్, నవంబర్ 15(క్రైమ్ మిర్రర్):** తోటి వారికి సాయం చేయడానికి తన వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేస్తూ సొంత లాభం కొంతమనుకొని కష్టాల్లో ఉన్నవారిని వెతికి మరి సహాయం అందించి దేవుడిగా మారుతున్నాడు...ఆపద సమయంలో రక్తం అవసరం



ఉంది అని ఫోన్ చేస్తే చాలు ఎక్కడున్నా వచ్చేస్తాడు,బోలతనం నిండిన మనసుతో.. ఇతరులు కష్టాల్లో వున్నప్పుడు ... ఆపదలో పడినప్పుడు చూసి తట్టుకోలేక ఎంతమాత్రం ఆలస్యం చేయకుండా అక్కడికి వెళ్ళి చేతనైన సాయం చేసే గొప్ప వ్యక్తిత్వం ఉన్న మనిషి... ఇలా ఇటు మానవత్వాన్నీ ... అటు భక్తితత్వాన్ని ఆవిష్కరిస్తూ తమ జీవితాన్ని సేవ మార్గంలో కొనసాగిస్తూ మానవ జన్మకు అర్థం.. పరమార్థం తెలుసుకుంటున్నాడు, సమాజానికి తెలియజేస్తున్నాడు,గతంలో ఎందరో చక్రవర్తులు ఈ భూమిని పాలించారు..ఎన్నో విజయాలు సాధించారు.కానీ ఏ ఒక్క మహారాజూ పొందవలసినది పొందాను,అంతా అనుభవించాను అనే తృప్తితో గతించలేదు.ఎందుకంటే ఏదీ ఆశించకుండా దానం వారు చేయలేదు,కాబట్టి మనం ఉన్నదాంట్లో.తోచినంత రక్తదానం చేసి.. మానసికంగా రాజయోగం అనుభవిస్తున్నాం అంటూ రక్తహీనతతో బాధ పడుతున్న వారికి తన వంతు తన శరీరంలోనీ రక్తాన్ని అందిస్తూ ప్రాణం పోస్తున్నాడు.కరీంనగర్ జిల్లా బొమ్మకల్ డివిజన్ వాసి గాలిపెల్లి కుమార్, 54 సార్లు రక్తదానం చేసిన మహనీయుడు)

# ఎంపిడిఓ ఆకస్మిక తనిఖీలు

**నూతనకల్(క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని పెదనెమిల, ఎర్రపాడ్,దిర్శనపల్లి గ్రామాల్లోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలను శనివారం ఎంపీడీఓ సునీత ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత, స్టాక్ వివరాలు,మెనూను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని ఆదేశించారు.ఐసీడీఎస్ సెంటర్‌ను సందర్శించి పిల్లల ప్రతిభను తెలుసుకున్నారు. చిన్నారులచే అభినయ గేయాలు పాడించి ముచ్చటించారు. దిర్శనపల్లి గ్రామంలోని నిర్మాణంలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈనాటి కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సత్యవతి,వినోధ, పాఠశాల ఉపాధ్యాయులు బొజ్జ కెనడీ,సవేందర్ రెడ్డి,ఎం.అయోధ్య, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



## మణికొండలో కార్తీక దీపదానం కార్యక్రమం

**గండిపేట(క్రైం మిర్రర్):** కార్తీక దీపదానం కార్యక్రమంలో భాగంగా అరుణాచల శివ సేన సత్‌సంగ్ వారు మణికొండలో వంద మంది



బ్రాహ్మణులకు స్వయంపాకం దానం చేశారు. ఈ కార్యక్రమంలో సత్‌సంగ్ సభ్యులు, మణికొండ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ సనాత ధర్మ పరిరక్షణకు అరుణాచల సేవ సత్‌సంగ్ వారు చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

### కారు ప్రమాదంలో గాయపడ్డ బీజేపీ సీనియర్ నాయకుడు డాక్టర్ ప్రేమ్‌రాజ్‌ను పరామర్శించిన నాయకులు

**గండిపేట(క్రైం మిర్రర్):** కారు ప్రమాదంలో గాయపడిన బీజేపీ సీనియర్ నాయకులు డాక్టర్ ప్రేమ్‌రాజ్, ఆయన



సతీమణిని శనివారం బీజేపీ నాయకులు పరామర్శించారు. ఈ నెల 13వ తేదీన మాడుగల వెళ్తుండగా దారి మధ్యలో కారుకు ప్రమాదం జరిగిందని తీవ్ర గాయాలపాలైయ్యారన్నారు. మొదట శంషాబాద్‌లోని ట్రేడెంట్ ఆసుపత్రిలో డాక్టర్ సత్యం ప్రాథమిక చికిత్స చేసిన అనంతరం హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రికి డాక్టర్ ప్రేమ్‌రాజ్‌ని తరలించడం జరిగిందన్నారు. అక్కడ వైద్యులు ఎమర్జెన్సీలో చికిత్స చేస్తుండగా రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు, జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, మల్లేష్‌యాదవ్, ఈ.వేణుగోపాల్, సుష్మలు పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితి డాక్టర్లతో అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం వారి మెడకు తీవ్రంగా గాయమై చికిత్స పొందుతున్నారని సతీమణి ట్రైడెంట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకుంటున్నారని తెలిపారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు

జక్కల ఐలయ్య యాదవ్



**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 15 (క్రైమ్ మిర్రర్):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించడం పట్ల వర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కల ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో శనివారం నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి సన్మానించారు. పూలమాల శాలువాలతోసత్కరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు జూబ్లీహిల్స్ గెలుపు నిదర్శనం అన్నారు. ఈ గెలుపుతో రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనకు ప్రజలు సంపూర్ణ మద్దతు ప్రకటించారన్నారు. రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి కానుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా ప్రజలు కాంగ్రెస్ పార్టీకే పట్టం కడతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ లక్ష్యమని ఆయన వివరించారు.